

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 19-8-2025


### యూరియా సరఫరా పై కలెక్టర్లు

## ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం
- రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి
- పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు
- యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు 18: వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు తో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు.

మిగతా 6లో...




- ఈ యేడు కేసుల్లో చిక్కిన వారు 1,789 మంది
- రూ. 64.1 లక్షల జరిమానా
- గత ఏడాది 6,005 కేసుల్లో 147 మందికి జైలుశిక్ష

**కరీంనగర్ ఆగస్టు 18:** మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కరీంనగర్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. నగరవ్యాప్తంగా ప్రతి రోజు ట్రాఫిక్ పోలీసులు, సివిల్ పోలీసులు పగలు, రాత్రి సమయాల్లో బ్రీత్ఎనలైజర్ పరికరాలతో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదివరకు రాత్రి పూట మాత్రమే డ్రంకెన్డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తాజాగా పగలు, రాత్రి అంటూ తేడా లేకుండా ఆకస్మికంగా రోడ్లపై తనిఖీ నిర్వహిస్తున్నారు. ఒక్కసారి డ్రంకెన్డ్రైవ్ తనిఖీల్లో వాహనదారుడు పోలీసులకు చిక్కితే జైలు శిక్ష లేదా జరిమానా నుంచి తప్పించుకోలేక పోతున్నారు. డ్రంకెన్డ్రైవ్ కేసుల్లో న్యాయస్థానాలు ఒక రోజు నుంచి 3 నెలల వరకు జైలుశిక్షలు విధిస్తున్నాయి. దీంతో వాహనదారులు బెంబేలెత్తున్నారు.

**మద్యం మత్తులో ప్రమాదాలు**

మద్యం సేవించి వాహనాలు నడుపడంతో ప్రమాదాలు జరిగి వాహనం నడిపివారితో పాటు రోడ్డుపై వెళ్తూ అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రయాణికులను చేరవేసే వాహనాల డ్రైవర్లకు కూడా డ్రంకెన్డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండడంతో వివిధ రకాల ఇబ్బందులు తగ్గిపోయాయి. మహిళలు అభద్రతాభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు.

ఈ ఏడాది జనవరి నుంచి జూలై చివరి వరకు కరీంనగర్ వ్యాప్తంగా నిర్వహించిన డ్రంకెన్డ్రైవ్లో 1,789 మంది మందుబాబులు పోలీసులకు చిక్కగా వారికి 64,10172 రూపాయలు జరిమానా కోర్టు విధించింది. 2024లో కమిషనరేట్ వ్యాప్తంగా 6,005 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదుకాగా 147 మందికి జైలుశిక్ష పడింది. గత ఏడాదిలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 203 మంది మృత్యువాత పడ్డారు. ఇందులో ఎక్కువ వరకు మద్యం మత్తులో డ్రైవింగ్ కారణంగానే ప్రమాదాలు జరిగినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

### సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను

## స్ఫూర్తిగా తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 18, (ప్రజాజ్యోతి)** సామాజిక సమానత్వానికి కృషిచేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు.

మిగతా 3లో...

# బహుజనుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ పాపన్న

### జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**చొప్పదండి, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** బహుజనులు, పీడితుల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న 375 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని 350 ఏండ్ల కిందటే నిరూపించిన యోధుడు సర్దార్ పాపన్న అని చెప్పారు. కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. అధిపత్య, అగ్రకుల పాలకులు బహుజనులను అనుగదొక్కుతున్న 17వ శతాబ్దంలో స్వీయ సైన్యం ఏర్పాటు చేశారన్నారు. దక్కన్ పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడని, తొలి బహుజన రాజు సర్దార్ పాపన్న అని వివరించారు. ఖిలాషాపూర్ కేంద్రంగా చేసుకొని మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఘనుడన్నారు. ఒక సామాన్యుడు ఆధునిక ఆయుధాలను సమకూర్చుకొని రాజ్యాధినేతలనే ఎదిరించిన ఘనత ఆయనదన్నారు. సామాజిక న్యాయం అమలు చేసి, సామాజిక విప్లవ రాచరికపు నీడలో ఆధిపత్యానికి వ్యతిరేకంగా జమీందారులను ఎదిరించి గోల్కొండ కోటను పరిపాలించారని తెలిపారు. మహనీయుడు సర్దార్ పాపన్న విగ్రహం ట్యాంక్ బండ్ పై ఏర్పాటుకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సర్వాయిపేటలో పాపన్న గౌడ్ నిర్మించిన కోటను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రు.4.5 కోట్లు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. సర్దార్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, నాయకులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, చొక్కాల తిరుపతి, గుడాల శ్రీనివాస్ గౌడ్, పెరుమాండ్ల వెంకటరాజం, పంజాల శ్రీనివాస్, కైరి రామకృష్ణ ,బత్తిని కనకయ్య, బత్తిని సతీష్, పంజాల నిరంజన్, నాగరాజు, సాగర్, రాజు ,రమేష్, కనకయ్య ,పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న

### ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ రూరల్, ఆగస్టు 18,ప్రజాజ్యోతి:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి,పరాక్రమానికి ప్రతీక అని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.సోమవారం సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ మండలం చర్లబూత్కూర్ గ్రామంలో కొండిన్య యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశలు కొనసాగిద్దాం... జై సర్వాయి పాపన్న... జై జై సర్వాయి పాపన్న... అంటూ నినాదాలు చేశారు.సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య,చర్ల బూత్కూర్ మాజీ సర్పంచ్ ధబ్బెట రమణారెడ్డి,మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కూర శ్యామ్ సుందర్ రెడ్డి,కొండిన్య యువత



అధ్యక్షులు జక్కు అజయ్ గౌడ్,ఉపాధ్యక్షుడు బుర్ర ప్రణయ్ గౌడ్,కార్యదర్శి మూల బలరాం గౌడ్,కొండిన్యూ యూత్ సభ్యులు వడ్లకొండ చందు, బుర్ర శ్రీకాంత్, కొట్టేపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం కులపెద్ద మూల లక్ష్మీరాజం గౌడ్ తోపాటు గౌడ సంఘం కులస్తులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు.. పెద్ద ఎత్తున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్. కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా 25న 'చలో హైదరాబాద్'



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 18, (ప్రజాజ్యోతి)** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఈనెల 25న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద సత్యాగ్రహ దీక్షకు దిగనున్నారు. ఈ దీక్షకు సంఘీభావంగా 'చలో హైదరాబాద్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలంతా ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో ఏకతాటిపై నిలవాలని పిలుపునిచ్చారు.జిల్లా, మండలాలు, నియోజకవర్గాల నుండి బీసీ కుల సంఘాల నేతలు, బీసీ ప్రజలు భారీగా తరలి వచ్చి దీక్షకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ప్రభుత్వం పై ఒత్తిడి కొనసాగిస్తామని, కేంద్రంపై నెపం వేస్తూ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తే బీసీలు సహించబోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, కాటా వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, నరాల శ్రీకాంత్, జమాల్ సూరజ్, పొన్నం అశ్విత్ తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న గౌడ్

### మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొనియాడారు. బహుజన వీరుడు సర్దార్ పాపన్న అడుగుజాడల్లో నడవాలని రవిశంకర్ అన్నారు. పాపన్న 375 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. నాటి రాజులపై తిరుగుబాటు చేసి బహుజనులకు అండగా నిలబడి పోరాటపటిమతో గెలిచినట్లు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచేస్తూ, ఆశయాలు నెరవేర్చడానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** సిరిసిల్ల నియోజకవర్గంలోని దుమాల గ్రామంలో ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు అన్న వేణి రవి, న్యాలకంటి సతీష్, పాండవుల శ్రీనివాస్, అందే చంద్రయ్య, గుర్రం మహేష్, కొండరాజు, చెట్కూరి రాజు, రామిండ్ల పిలుపు, నజీర్ బద్దిపడిగే మల్లారెడ్డి, సోమారపు బెంజి తదితరులు పాల్గొన్నారు.
లబ్దిదారులు:బద్దిపడిగే లత ?9,000ధర్మరపు బాలయ్య ?20,000 సయ్యద్ గోరబ్ 14,500పెంజర్ల రాజవ్వ ?14,000కురుకుంట్ల లత ?23,000మొత్తం ఐదుగురికి సహాయనిధి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# జీవనోపాధి



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 18 ప్రజా జ్యోతి** ఊరూరా, వాడవాడలా తిరుగుతూ కూరగాయలు విక్రయిస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్న లక్ష్మీ నరసయ్య గారు గంభీరావుపేట మండలం లింగన్నపేట సమీపంలోని చిన్న గ్రామానికి చెందినవారు. జీవనోపాధి కోసం తన బైక్‌పై కూరగాయల బస్తాలు, సంచులు మోసుకొని గ్రామాల మధ్య తిరుగుతూ అమ్మకం చేస్తున్నారు. గంభీరావుపేట మండలమే కాకుండా ఎల్లారెడ్డి పేట, ముస్తాబాద్ మండలాల్లో కూడా ఆయన కూరగాయల విక్రయం చేస్తున్నారు.కష్టాలను లెక్కచేయకుండా, ప్రతి ఇంటికి తాజా కూరగాయలు అందించేందుకు తిరుగుతున్న లక్ష్మీ నరసయ్య గారి శ్రమ అభినందనీయం. వీరిలాంటి కష్టజీవుల వలననే గ్రామీణ ప్రజలకు తక్కువ ధరలో, ఇంటి వద్దకే కూరగాయలు చేరుతున్నాయి.

# సన్ సోలార్ ఏజెన్సీ ప్రారంభోత్సవం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సన్ సోలార్ ఏజెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎన్నారై రాదారపు సత్యం, సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బుగ్గారెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మీసం రాజు, ఎనగందుల నర్సింలు, బాధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి నుండి పోత్తూరు డబుల్ రోడ్డు లో భూములు కోల్పోతున్న వారికి నష్ట పరిహారం ఇవ్వాలి

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన భూ నిర్వాసితులు**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 18,(ప్రజాజ్యోతి)**

గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు చేపట్టనున్న రెండు వరసలరహదారిలో భూములు కోల్పోతున్న నిర్వాసితులందరికీ నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం రోజున ఆ ప్రాంత భూ నిర్వాసితులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. రెండు వరసల రహదారి నిర్మాణంలో వ్యవసాయ భూములు కోల్పోతున్న రైతులందరికీ నష్టపరిహారం చెల్లించకుండా , ఏలాంటినోటీసులు ఇవ్వకుండా , వేసిన పంటను నిర్ధక్షణంగా తొలగిస్తూ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నారన్నారు. ఈ విషయంపై లోగోడ సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని , గౌరవ హైకోర్టులో ఈ విషయంపై కేసు వేయడం జరిగిందని తెలిపారు. దీనికి కోర్టు మూడు వారాల గడువులోపు రైతుల సమస్య పరిష్కరించాలని ఆదేశాలు , ఆర్డర్స్ కూడా ఇచ్చిందన్నారు. కానీ కోర్టు ఆర్డర్స్ కూడా లెక్కచేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ రహదారి నిర్మాణ పనులను చేపడుతున్నారని . మాధ పూర్ , కాశీం పేట రైతులు జిల్లా కలెక్టర్ ని కలిసి తమ గోడును వెళ్ళబోసు కున్నారు.

## ఘనంగా బహుజన వీరుడి జయంతి వేడుకలు

**తెలంగాణ పౌరుషానికి ప్రతినిధి సర్వాయి పాపన్న : మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్**

**తంగళ్ళపల్లి ఆగస్టు 18: (ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు,వివిధ సంఘాల నేతలు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూపేద ప్రజల కోసం విరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని నేటి తరానికి ఆదర్శం అన్నారు,సామాన్య కుటుంబంలో పుట్టి మొఘల్ చక్రవర్తులను ఓడించి గోల్కొండ కోటపై విజయ పతాకం ఎగరేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. పీడిత జనుల కోసం, బహుజుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు అని,సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న లక్ష్యాల దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ రమణ రెడ్డి, ఎగుర్ల కరుణాకర్, కందుకూరి రామ గౌడ్, కొత్త రవి గౌడ్, బాలసాని శ్రీనివాస్, అంకారపు రవీందర్, మచ్చ ఆంజనేయులు, మచ్చ శ్రీనివాస్, రాపెల్లి ఆనందం, సుద్దాల కర్ణాకర్, సుద్దాల శ్రీనివాస్, ఆసాని లక్ష్మారెడ్డి, బండి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 18, (ప్రజాజ్యోతి)**

సామాజిక సమానత్వానికి కృషిచేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన విషయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పాపన్నఆనాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలలో పోరాట పటిమ పై దశ, దిశ, నిర్దేశం చేశారని అన్నారు. సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటి మీద పోరాటం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం జిల్లా అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల స్వామి గౌడ్, పట్టణ అద్యక్షులు దూలం అంజయ్య, రాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్యా గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మార్క రాజు గౌడ్, పురుషోత్తం ,ఆశిష్ గౌడ్, సాగర్ గౌడ్, అనిల్ గౌడ్ గనగోని సత్యం, బండారి గాయిత్రి, శరణ్య, ఉయ్యాల శ్రీనివాస్ , బైరీ రాజు గౌడ్, బిసి సంఘం నాయకులు శ్రీధర్, నేరుమట్ల మల్లేశం పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**




రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమానత్వం కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వక్తలు పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గంట శ్రీహరి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.గౌడ సంఘం మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ, “తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. బడుగుల ఆశాజ్యోతి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తాం” అని పేర్కొన్నారు.మండల గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, “17వ శతాబ్దంలోనే బడుగుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్నగౌడ్. పాలకుల ఇష్టారాజ్యపు పన్నులకు వ్యతిరేకంగా ప్రత్యేక ప్రణాళికలు రచించి బుద్ధి చెప్పిన వీరుడు. గెరిల్లా యుద్ధాలతో గోల్కొండ, వరంగల్ కోటలను జయించిన మహాపురుషుడు” అని గుర్తు చేశారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ, “బహుజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పాపన్న గౌడ్ ఆదర్శప్రాయుడు, ఆయన సేవలు చిరస్మరణీయాలు” అన్నారు. ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, “పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరస కృష్ణహారి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధి బండారి బాల్రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్, బీజేపీ సోషల్ మీడియా ప్రతినిధి మాలోత్ సాయి కిరణ్ నాయక్, గంట బాలకృష్ణ గౌడ్, బోల్గం రంగా గౌడ్, పందిల్ల లింగం గౌడ్, గంట బాల గౌడ్, గంట ఆంజనేయులు గౌడ్, గంట బుచ్చా గౌడ్, గంట చిన్న ఎల్లా గౌడ్, గంట సతీష్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గంట రవీందర్ గౌడ్, బుచ్చి లింగి సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత కాంగ్రెస్ పాపమే

**మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**చొప్పదండి, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**

సీఎం రేవంత్‌రెడ్డికి ముందుచూపు లేకపోవడం, కాంగ్రెస్ సర్కారుచేతగానితనం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎరువుల కోసం క్యూలుకనబడుతున్నాయని, ఎరువులు ఇవ్వడం చేతకాకపోతే సీఎం రేవంత్ రాజీనామా చేయాలన్నారు.కేసీఆర్ హయాంలో ఎరువుల దుకాణాల వద్ద ఎప్పుడైనా పోలీసులు కనిపించారా అని గుర్తుచేశారు.ఎరువుల బస్తాల కోసం రైతులను లైన్‌లో నిలుచోబెట్టి పాత రోజులను కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని సుంకె ఎద్దేవా చేశారు. పొద్దున 5 గంటలకే ఎరువుల కేంద్రాల వద్దకు రైతులు వచ్చి చెప్పులు లైన్‌లో పెట్టి వేచి చూడాల్సిన వ రిస్థితి వచ్చిందన్నారు .యూరియా కొరత.. కాంగ్రెస్ పాపమే.. పదేండ్లలో లేని చెప్పుల లైన్లు ఇప్పుడు ఎందుకొొచ్చి నయి..సీఎం రేవంత్‌రెడ్డికి ముందుచూపు లేకపోవడం, కాంగ్రెస్ సర్కారు చేతగానితనం వల్ల కొరత ఏర్పడింది అని ఆగ్రహం వ్యక్తం చేసారు.రేవంత్‌ది చేతగాని సర్కారు16 మంది ఎంపీలు గెలిచి తెలంగాణకు తెచ్చిందిగుండుసున్నా.. కేసీఆర్ హయాంలో ఇంటికే ఎరువులు తెచ్చి పంపిణీ చేసినంసాగు తగ్గినా ఎరువులు దొరకని దుస్థితి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎరువుల కోసం క్యూలు కనబడుతు న్నాయని,ఎరువులు ఇవ్వడం చేతకాకపోతే సీఎం రేవంత్ రాజీనామా చేయాలన్నారు. ఈసారి కాలం సరిగ్గా కాక, కాళేశ్వరం నీళ్లు రాక చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా తక్కువ ఎకరాల్లో మాత్రమే రైతులు పంటలు వేశారన్నారు. సాగు తగ్గిందని, పూర్తిస్థాయిలో రైతులుపంటలు వేసి ఉంటే ఎరువుల కోసం ఇంకా ఎంతో కష్టమయ్యేదో అని సుంకె రవిశంకర్ అన్నారు.కాంగ్రెసోళ్లు ఇప్పుడు ఎందుకురావట్లేదు..కేసీఆర్‌ను తిట్టుడు కాదు.. పాలన మీద దృష్టిపెట్టాలని సీఎం రేవంత్‌కు స్వయాన కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డేచెబుతున్నాడని సుంకె గుర్తుచేశారు. బీజేపీ, కాంగ్రెస్‌కు కలిపి 16 మంది ఎంపీలు గెలిచినాతెలంగాణకు ఎరువులు తేవడంలోవిఫలమయ్యారని విమర్శించారు. ఎరువుల సబ్సిడీ నుంచితప్పించుకోవడానికి, సబ్సిడీ ఎగబెట్టడానికి రైతులను మోసం చేస్తున్నారని సుంకె మండిపడ్డారు. ఎన్నికలప్పుడు ఊరూరా తిరిగిన కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఇప్పుడు ఎందుకు లైన్‌లో నిలుచున్నరైతులదగ్గరకు రావడం లేదని ప్రశ్నించారు. పచ్చిరొట్టె విత్తనాలు సరఫరా చేయలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్‌ది అని సుంకెవిమర్శించారు. ఎండాకాలంలో వడగండ్లకు పంట నష్టపోతే ఇప్పటి వరకు రూపాయి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించలేదన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ పుణ్యమా అని ఊర్లలో మళ్లీ మోటర్ వైండింగ్ దుకాణాలుతెరుచుకున్నాయని, రేవంత్ ప్రభుత్వానికి చేతలు తక్కువ, మాటలు ఎక్కువ అని ఎద్దేవా చేశారు. రైతుల కంటే మీకు పదవులే ముఖ్యమా అని సుంకె రవిశంకర్ బీజేపీ, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులనుప్రశ్నించారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శం

**ఆయన పోరాటం స్ఫూర్తిదాయకం**

**గోల్కొండ రాజ్యాన్ని పాలించిన అసమాన్యుడు..**

**బహుజనుల రాజ్యాధికారం కోసం అలుపెరగని పోరాటం చేసిన వీరుడు..**

**సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలి..**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ**

**ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు ఘన నివాళి...**

**పలు చోట్ల జయంతి ఉత్సవాలకు హాజరు**



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 18, (ప్రజాజ్యోతి)** భారత తొలి తెలుగు విప్లవకారుడు.. మొదటి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. సామాజిక సమానత్వం.. బహుజనులకు రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న గౌడ్ అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు అని కొనియాడారు. సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని చింతకుంట, రేకుర్తి చౌరస్తా, అల్గునూరు వంతెన వద్ద వెలిచాల రాజేందర్ రావు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ తన పోరాటాలతో పాలకులను గడగడలాడించిన సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. రాజ్యాధికారం గురించి సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజుల్లో ఏకంగా గోల్కొండ రాజ్యాన్ని ఏలిన ఆ సమాన్యుడు సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. అతి సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన సర్వాయి పాపన్న గౌడ్ నాడు మొగల్ చక్రవర్తుల వెన్నులో భయం పుట్టించిన ఘనుడు అని పేర్కొన్నారు. గోల్కొండ కోట పై జెండా ఎగరవేసిన బహుజనల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని కొనియాడారు. 1650 వ సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ ప్రస్తుత జనగామ జిల్లా కిలాషాపూర్ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ జన్మించారని పేర్కొన్నారు. రాజ్యాంగం చట్టాలు లేని రోజుల్లోనే ప్రజల హక్కుల కోసం సర్వాయి పాపన్న గౌడ్ పోరాడారని గుర్తు చేశారు. మొగల్ సైన్యాన్ని ఎదిరించి నిలబడిన వీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సర్వాయి పాపన్న విగ్రహాలు 4000 ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన జీవిత గాథలు.. పోరాట స్ఫూర్తి రాబోయే తరాలకు తెలియజేసేందుకు ప్రతి గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగ ఉపాధి రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం కల్పించేందుకే 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించి తీరుతుందని రాజేందర్ రావు స్పష్టం చేశారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చు అని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిరూపించారని పేర్కొన్నారు. విద్యా ఉద్యోగాల్లో బహుజనులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని రాజేందర్ రావ్ తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు, గౌడ సంఘం నాయకులు, పలువురు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణుని శోభాయాత్ర

**యాదవులు రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగాలి - జిల్లా అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్**



**తంగళ్ళపల్లి ఆగస్టు 18: ( ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో పండుగ వాతావరణం లో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించిన మండల యాదవ సంఘం నాయకులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్,మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలడ్డూను వేలం పాటలో 20 వేల రూపాయలకు దక్కించుకున్న గొట్ల మధు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.తంగళ్ళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్,మందాటి తిరుపతి యాదవ్ ల ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.కృష్ణాష్టమి వేడుకల్లో ఉత్సాహంగా పెద్ద ఎత్తున పాల్గొన్న యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవులు రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు జక్కుల నాగరాజు యాదవ్,ఎన్నారై జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు అరకుటి మల్లేశం యాదవ్,ఉపాధ్యక్షుడు చరణ్ యాదవ్,కోశాధికారి మోతే మహేష్ యాదవ్,జిల్లా నాయకులు గొట్ల ఐలయ్య యాదవ్,కార్యదర్శి చెన్నవేని తిరుపతి యాదవ్,సహాయ కార్యదర్శులు మేఖల రమేష్,అన్నవేని రాజు,సంస్కృతిక కార్యదర్శి ధోరగొల్ల రాజేశం,ప్రచార కార్యదర్శులు జక్కుల కొమురయ్య,సింగర వేణి లచ్చయ్య,ముఖ్య సలహాదారులు అరకుటి మహేష్,కొత్తపల్లి శ్రీనివాస్,బీనవేని మల్లేశం, కురుమ సంఘం అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్, కార్యవర్గ సభ్యులు ఉడతల కుంటయ్య,శ్యాగ దేవయ్య,జగ్గాని రాజేశం,మల్లారపు తిరుపతి,యాదవ సంఘం నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 18(ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు బిరుదు కృష్ణ,మహమ్మద్ రఫీక్, రజక శ్రేణులు నిట్టూరి శ్రీనివాస్, రాజేశం హాజరై, పాపన్న చిత్రపటానికి గౌడ సంఘ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాపన్న జయంతి అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు అంతటి లచ్చయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కేక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, బాలసాని కరుణాకర్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, అనపురం శ్రీనివాస్ గౌడ్, మంద శివ గౌడ్, కొయ్యడ వెంకటేష్ గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్, వీరయ్య గౌడ్, పంతంగి శ్రీనివాస్ గౌడ్, పొన్న మధుకర్ గౌడ్, రమేష్ గౌడ్,తో పాటు గౌడ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రుక్మాపూర్ జడ్ పి హెచ్ఎస్‌కు మైక్రోస్కోప్ అందజేత

**చొప్పదండి, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలం రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ కు గ్రామానికి చెందిన కూర్మాచలం మనోజ్ ప్రభాకర్ రు. 5000 విలువ చేసే మైక్రోస్కోప్‌ను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పసుపునూరి శ్రీధర్ దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి, సముద్రాల అంజయ్య, సంగనభట్ల సురేందర్, మాధవరపు శారద, బండపల్లి మల్లికార్జున్, సుంకే ఉమాదేవి, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, సిఆర్పిలు సురేందర్, రమేష్ పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు

**కొనరావుపేట:ఆగస్టు.18(ప్రజా జ్యోతి)**





సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు కొనరావుపేట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎల్లమ్మ ఆలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బానిసత్వానికి వ్యతిరేకంగా మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు అలాగే మండలంలోని మల్కపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకొని సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు అబ్బసాని శంకర్ గౌడ్ దొంతర వేణి శ్రీనివాస్ గౌడ్ వెంగలి వెంకన్న గౌడ్ తాళ్లపల్లి శ్రీకాంత్ గౌడ్ తీగల రవీందర్ గౌడ్ మలకపేట గౌడ సంఘం అధ్యక్షులు పాకాల అంజయ్య గౌడ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మరియు సాధుపల్లి కాశీనాథ్, ఎదురుగట్ల పరశురాములు పాకాల అంజయ్య వెంగళ దేవయ్య పాకాల వినయ్ గౌడ్ సాధుపల్లి అరవింద బొల్లారం తిరుపతి నాగయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ



**గోదావరిఖని , ఆగస్టు 18(ప్రజా జ్యోతి)**
ప్రమాదాలకు,అనారోగ్యానికి గురి కాకుండా పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ సూచించారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య సిబ్బందికి ఆమె రెయిన్ కోట్లను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది భద్రత కోసం అందజేసిన వ్యక్తిగత రక్షణ కిట్ ఉపయోగించడంతో పాటు వర్షంలో రెయిన్ కోట్లను కూడా తప్పనిసరిగా ధరించాలన్నారు.నాణ్యత లో రాజీ పడకుండా గతంలోకంటే మన్నికైన రెయిన్ కోట్లను తెప్పించి పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు.నగరంలో వర్షాలు విపరీతంగా కురుస్తున్న దృష్ట్యా అంటువ్యాదులు ప్రబలకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్య నిర్వహణ మరింత పకడ్బందీగా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్,డి ఇ శాంతి స్వరూప్,సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్,సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్,జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి పాల్గొన్నారు.

## ఆగస్టు 22 లోపు వసతి గృహాల ఆహార పదార్థాల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

### జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు -18:**
ఆగస్టు 22, సాయంత్రం 5 గంటల లోపు పెద్దపెల్లి జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన ఆహార పదార్థాల సరఫరా కోసం టెండర్లు దాఖలు చేయాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 2025-26 విద్యా సంవత్సరానికి అవసరమైన కిరాణా సరుకులు కూరగాయలు పండ్లు స్కిన్లెస్ చికెన్ మటన్ క్యాటరింగ్ సేవలు చేయుటకు ఆసక్తి గల వ్యక్తులు నుండి సీల్డ్ రిటెండర్లు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి గలవారు ఆగస్టు 22 లోపు తమ టెండర్లు దాఖలు చేయాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అవగాహన కార్యక్రమం



**ఎల్లారెడ్డిపేట ,ఆగస్టు18 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. అనిత గారు ఈ రోజు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం, నీరు నిల్వ ఉండకుండా చూడటం, దోమల ద్వారా వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక PHC వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత కేంద్రాలలో ఫిజియో థెరపిస్టు సేవలు అందించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు -18:**
ఆగస్టు 21 లోపు భవిత కేంద్రాలలో ఫిజియో థెరపిస్టు సేవలు అందించేందుకు దరఖాస్తుల ఆహ్వానం ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.అంతర్గాం, ఎలిగేడు, జూలపల్లి , ఓదెల, పెద్దపల్లి రామగిరి, రామగుండం ,శ్రీరాంపూర్ ,సుల్తానాబాద్ మండల భవిత కేంద్రాలలో విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు అందించేందుకు ఆసక్తి, అర్హత గల ఫిజియోథెరపీస్టు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఫిజియోథెరపీ డిగ్రీ (బిపీటీ)/ఎంపీటీ విద్యార్హత ఉన్న స్థానికులు అర్హులు అవుతారని, క్యాంపు 1:00 కి వెయ్యి రూపాయలు చొప్పున నిర్వహించే విధంగా అవర్స్ బేస్ గా పని చేయాల్సి ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 21 లోపు తమ దరఖాస్తులను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 320 లో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు సమన్వయకర్త 9502746161 నెంబర్ నందు సంప్రదించాలని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గతం కంటే 6 వేల మెట్రిక్ టన్నుల అధికంగా

## యూరియా రైతులకు సరఫరా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి**

**ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపు**

**నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుంది**

**ఆగస్టు 26న విదేశాలలో ఉద్యోగ అవకాశాల పై యువతకు అవగాహన కల్పన**

**టాస్క్ కోర్సులలో నిరుద్యోగ యువత రిజిస్టర్ చేసుకోవాలి**



యూరియా లభ్యత, ఇందిరమ్మ ఇండ్ల, యువతకు ఉపాధి తదితర అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు 18:**
గత సంవత్సరం కంటే 6000 మెట్రిక్ టన్నులు అధికంగా నేటికీ రైతులకు యూరియా సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, టామ్ కామ్, ఏటిసి/ఐటిఐ సీట్ల లభ్యత, టాస్క్, ఎన్.ఎ.సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలం సీజన్ లో గత సంవత్సరం కంటే నేటికీ 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అధికంగా సరఫరా చేశామని అన్నారు. మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని , రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల, ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి వస్తాయని అన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెచ్చుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్రా లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళ్తుందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పటి వరకు 3926 లబ్దిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని, 1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయని అన్నారు .పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరు పేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని , మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించామని, ఇసుక, మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని, మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని, మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.న్యాక్ కేంద్రం ద్వారా వినోద రంగంలో మూడు నెలల అందిస్తున్నామని, దీనికి చెల్లించాల్సిన ఫీజులో జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాక్ కేంద్రం ద్వారా కోర్సులు నేర్చుకున్న యువతకు మల్టీనేషనల్ కంపెనీలలో 3 నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభిస్తున్నాయని, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాసైన నిరుద్యోగులు ముందుకు వచ్చి కోర్సులకు టాస్క్ కోర్సులలో రిజిస్టర్ కావాలని అన్నారు.ఐటిఐ, ఏటీసీ కేంద్రాలలో అవసరమైన ఆధునిక యంత్రాలను అందుబాటులో పెట్టామని, ఈ కోర్సులలో సీటు కోసం ఆగస్టు దరఖాస్తుల స్వీకరిస్తామని, టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీ కేంద్రాలను నడుపుతున్నామని, ఈ కోర్సులు చేసిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా, 2 దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం**

**రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి**

**పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు**

**యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు 18:**

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు తో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.. యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డి.సి.పి.కరుణాకర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుకడప ప్రతిష్ట

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):**



ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపెల్లి గ్రామానికి చెందిన మందాటి పరుశు రాములు గారికి ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, మొదటి విడతగా ఒక లక్ష రూపాయలు వారి ఖాతాలో జమ అయ్యాయి. దీనితో వారు నూతన గృహానికి కడప శిలా ప్రతిష్ట పూజ నిర్వహించార ు.వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందాటి శ్రీశైలం మాట్లాడుతూ, “ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మా సొంత ఇంటి కలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది. అందుకు కాంగ్రెస్ పార్టీకి మరియు ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. పార్టీకి రుణపడి ఉంటాం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టర్ మేండే శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు జంగా భూమిరెడ్డి, పోతుల భాస్కర్ యాదవ్, జనార్ధన్ రెడ్డి, లచ్చిరెడ్డి, మాదాస్ బాబు, డాక్టర్ మోహన్, వరుకూటి రాజమల్లయ్య రెడ్డి, బాబు మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 18 (ప్రజాజ్యోతి):**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిదగు గోవర్ధన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిరుపేద కుటుంబాలకు చెందిన 200 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండల అధ్యక్షులు, టౌన్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అనుపురం పాఠశాల విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ




**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 18, (ప్రజాజ్యోతి)**

ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో అనుపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం (ఎల్‌సిఐఎఫ్) కో ఆర్డినేటర్ లయన్ మానువాడ శంకర్ దాత్రుత్వంలో జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్దాస్ విఠల్, లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు డిక్షనరీలను సద్వినియోగం చేసుకొని భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.నాలుగో తరగతి నుండి పదవ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులకు డిక్షనరీలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూక్య బన్నాజీ, క్లబ్ కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, ఉపాధ్యాయులు రమేష్, రవీందర్, రజిత, లక్ష్మీనారాయణ, హెచ్ఎం పల్లవి, నీరజ, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యాంత్రాల పంపిణీ

**జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్**

**ఆసక్తి గల వారు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారిను సంప్రదించాలి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు 18:** ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల పంపిణీ కు శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద స్ప్రేయర్స్ (హ్యాండ్, బ్యాటరీ పవర్) , రోటావేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి 50 శాతం రైతుపై పంపిణీ చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద లబ్ది కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆపరేటర్లు పేర్కొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



**కొనరావుపేట: ఆగస్టు.18(ప్రజా జ్యోతి)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లోని పిల్లలకు కోనరావుపేట మండల వైద్యాధికారి డా: వేణుమాధవ్ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు అప్ డే సందర్భంగా ఏదైనా అనారోగ్య కారణాల వలన వేయని పిల్లలకు ఈరోజు వేయడం జరిగిందని తెలిపారు ఇందులో ఏఎన్ఎం ఆశ వర్కర్ పాల్గొన్నారు

## మార్వాడీల జోలికి వెళ్తే ఖబర్దార్

**ఈ దేశం లో ఎక్కడైనా నివసించే హక్కు అందరికీ ఉంది**

**బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి**

**ఇల్లరకుంట,ఆగస్టు18 ( ప్రజాజ్యోతి ):**



భారత దేశ పౌరులు దేశంలో ఏ రాష్ట్రంలోనైనా నివసించే హక్కు రాజ్యాంగం కల్పించిందని బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అన్నారు. ఈ మద్యకాలంలో ఇద్దరు మనుషుల మధ్యన జరిగిన గొడవని రెండు వర్గాల మధ్య గొడవగా చిత్రీకరించి మార్వాడీ గొ బ్యాక్ అనీ హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చే ప్రయత్నం జరుగుతుందని రమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటువంటివి తెలంగాణ కే కాదు దేశానికి కూడా మంచిది కాదు అని ,మార్వాడీలు తెలంగాణ సమాజంలో భాగంగా కలిసి పోయారు.. కొత్తగా మార్వాడి గో బ్యాక్ అనే నినాదం తెలంగాణ సమాజానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ఉంది కొంత మంది తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్యలో గొడవలు పెట్టి హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చి పైశాచిక ఆనందం పొందాలని ఇదంతా చేస్తున్నారు కోమటోళ్లు సామాజిక స్మగ్లర్లు అని మాట్లాడి పుస్తకాలు రాసిన వల్లే నేడు మార్వాడీలను నిందిస్తూ వాళ్లని చెడుగా చూసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.హిందూ సమాజం లో ఈ రకం గా వివక్షని సృష్టిస్తున్న వాళ్లను వదలబోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు 18:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన స్వరూప భారీ వర్షాలకు తన ఇండ్లు కూలిపోయిందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు .పెద్దపల్లి మండలం రాఘవ పూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ పెద్ద బొంకూరు గ్రామంలో సర్వే నెంబర్ 534 లో 6 ఎకరాల భూమి ఎల్.ఆర్.ఎస్ అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా ఓపెన్ ప్లాట్లు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గోనెల రవి, ఎన్.లక్ష్మి, ఓదెలు , రాజమల్లు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి 59వ సర్వే నెంబర్ లో భూమి గత 40 సంవత్సరాలుగా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నారని, ఆ భూమి ప్రస్తుతం తన కబ్జాలో ఉందని, తనకు ఎటువంటి పట్టా లేదని మోకా పై సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు -18:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘన నివాళులు అర్పించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర, ముఖ్య అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని ఆయన పాలించారని, ప్రతి వర్గాన్ని తన పాలనలో కలుపుకొని వెళ్లారని అన్నారు.ఔరంగ జేబ్ ప్రపంచంలో మంచి కీర్తి సంపాదిస్తున్న సమయంలో ఒక సామాన్య వ్యక్తి నుంచి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పరిపాలన చేసే స్థాయికి పాపన్న గౌడ్ ఎదిగారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ్, మాజీ ఎం పి పి గోపగాని సారయ్య గౌడ్, గౌడ సంఘాల నాయకులు బాలసాని వెంకటేశం గౌడ్, జాగిరి అంజి గౌడ్, పడాల సతీష్ గౌడ్, మూల మల్లేశం గౌడ్,బొబ్బిలి రాజమౌళి గౌడ్, కొండ సుజాత గౌడ్, బీసీ నాయకులు తాడూ రి శ్రీమాన్, నరేంద్ర, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి**



**కరీంనగర్ క్రైం, ఆగస్టు 18 ,ప్రజాజ్యోతి:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం గొల్లపల్లి గ్రామా శివారు లోని వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రావానాకు పాల్పడుతున్న మూడు ట్రాక్టర్లను, ఇసుక తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు, పట్టుబడిన వారిలో గొల్లపల్లికి చెందిన దాసరి సంపత్(40),జగదేవిపేటకు చెందిన పల్లపు కనుకయ్య (28),ఏ-3. దాసరి సంపత్(40) ఉన్నారు,వీరి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై పోలీస్ శాఖ నిఘా ఎప్పటికీ ఉంటుందని ఇప్పటికైనా వారు తమ పద్ధతులు మార్చుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు,